


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 91 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 24 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-

# క్వాంటం రంగంలో ఏపీదే లీడ్ రోల్



- ఏపీలో క్వాంటం స్కిల్ రోడ్ మ్యాప్ సిద్ధం
- రెండేళ్లల్లో అమరావతి నుంచే క్వాంటం పరికరాల ఉత్పత్తి
- క్వాంటం విజన్ ను, విప్లవాన్ని అందిపుచ్చుకోండి
- క్వాంటం టెక్నాలజీతో నోబెల్ స్థాయికి మన పరిశోధనలు చేరాలి
- "క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లెక్చర్
- క్వాంటం ప్రోగ్రామ్ లో వివిధ అంశాలను ప్రజెంటేషన్ ద్వారా టెక్ విద్యార్థులకు వివరించిన సీఎం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్ దేశంలో క్వాంటం టెక్నాలజీ విప్లవానికి ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం సహా దాని అనుబంధ రంగాల్లో నిపుణులను తయారు చేసేలా తాము కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం, వైసర్, క్యూబిట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్ లో భాగంగా వేల మంది టెక్ విద్యార్థులతో ముఖ్యమంత్రి క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి నిర్వహిస్తున్న అతిపెద్ద శిక్షణా కార్యక్రమంలో డిజిటల్ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు



టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన విజన్ ను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమానికి క్వాంటం ప్రోగ్రామ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అమెరికా నుంచి వైసర్ సంస్థ ప్రతినిధులు, క్యూబిట్, ఐబీఎం సంస్థల ప్రతినిధులతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ సహా వేర్వేరు ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలల మిగతా .. 2లో..

అబ్బే ఖనిజాల కోసం కాదు..

# జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌ల్యాండ్ కావాలి: ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంపై ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని మిగతా .. 2లో..

దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి

# కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- దివ్యాంగులకు త్వరలో ఉచితంగా త్రిచక్ర మోటార్ వాహనాలు
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించినందుకు గానూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రికి కృతజ్ఞతలు



**అమరావతి / వెలగపూడి సచివాలయం, విశ్వం వాయిస్ న్యూస్ :** దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డీఎస్ బీవీ స్వామిని దివ్యాంగులు కలిసి....ఇటీవల దివ్యాంగులకు 7 వరాలు (ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అమరావతిలో దివ్యాంగ్ భవన్, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, క్రీడలకు ప్రోత్సాహం,ప్రత్యేక ఆర్థిక సబ్సిడీలు, బహుళ అంతస్తుల ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టులలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, వైద్య, సామాజిక భద్రత) ప్రకటించినందుకు గానూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, గౌరవానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.6 పింఛన్ ఇస్తున్నాం. దివ్యాంగులకు ఉచితంగా త్వరలో త్రీ వీలర్స్ (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందిస్తాం. రూ.17.50 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 10 మంది చొప్పున 1,750 మంది దివ్యాంగులకు మిగతా .. 2లో..

# నేషనల్ హెరాల్డ్ కేసు..

## సోనియా, రాహుల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ తదితరులపై దాఖలు చేసిన ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు నిరాకరిస్తూ విచారణ కోర్టు జారీ చేసిన ఆదేశాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. ఈడీ దరఖాస్తుపై స్పందించాల్సిందిగా సోనియా, రాహుల్ తదితరులకు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణ కోర్టు జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించాలని ఈడీ కోరింది. దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా తన ఛార్జిషీటు దాఖలు చేయలేదని, అందువల్ల దాన్ని అనుమతించడం చట్టసమ్మతం కాదని ట్రయల్ కోర్టు స్పష్టం చేసిన విషయం మిగతా .. 2లో..

గుంతలు లేని రోడ్లుగా

# ఏపీని తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యం

- జనవరి ఆఖరుకల్లా రహదారుల మరమత్తులు పూర్తి చేస్తాము
- మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానించే 85 రహదారులు పురోగతిలో ఉన్నాయి
- పీపీపీ, హైబ్రిడ్ ఆన్యుటీ పద్ధతులలో స్టేట్ హైవేస్ అభివృద్ధికి ప్రణాళికలు
- రాష్ట్ర ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామాత్యులు బి.సి. జనార్ధన్ రెడ్డి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 10,294 కి.మీ.రహదారుల మరమత్తులు, అభివృద్ధికి రూ.3వేల కోట్లు మంజూరు చేసిందని రాష్ట్ర ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామాత్యులు బి.సి. జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్టేట్ హైవేలు, జిల్లాల, మండలాల రహదారుల మరమత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇటీవల వచ్చిన తుఫాన్ ల దెబ్బకు మరికొన్ని రహదారులు మరమత్తులకు గురయ్యాయని, వాటిని సైతం త్వరలోనే పూర్తి చేసి ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉండే రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామని హామి ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రహదారుల నిర్మాణం, మరమత్తులకు అధిక ప్రాధాన్యత కల్పించిందని, ఇందుకోసం అవసరమైన నిధులను విడుదల చేయడం జరిగిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో గుంతలు లేని రాష్ట్రంగా తయారు చేయడానికి మిషన్ పాట్ హోల్ లో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను 20,060 కి.మీ రోడ్ల మిగతా .. 2లో..

# గర్భిణిపై వైకాపా కార్యకర్త దాడి...

## నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు



**కదిరి పట్టణం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా ముత్యాలవాండ్లపల్లిలో గర్భిణిపై దాడి చేసిన వైకాపా కార్యకర్త అజయ్‌దేవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని కదిరి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నడిపించుకుంటూ పీఎస్‌కు తీసుకెళ్లారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ముత్యాలవాండ్లపల్లిలో వైకాపా పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. గ్రామంలో కేకు కోసి, బాణసంచా కాలుస్తూ అరుపులు, కేకలతో హంగామా చేశారు. గ్రామానికి చెందిన ఏడునెలల గర్భిణి సంధ్యారాణి ఇంటివద్ద పదేపదే బాణసంచా కాల్చడంతో.. శబ్దాలతో మిగతా .. 2లో..

ప్రైవేటు పాఠశాలలకు

# ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



- పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిత్యం కష్టపడుతున్నారు
- ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టి సమయం వస్తుంది
- రాష్ట్రంలో 16 వేల పై నే టీచర్లును భర్తీ చేయడం జరిగింది
- ప్రతి సంవత్సరం డిఎస్‌సి ద్వారా టీచర్లు నియమించడం జరుగుతుంది

- జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా కేంద్రం నందు గ్రాంట్ : సి యం ఎష్యూరెన్స్ మరియు పియం శ్రీ రూ. 148.80 ం 64.70 లక్షలతో నూతనంగా నిర్మించిన పురపాలక ఉన్నత పాఠశాల భవనంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ,యం.పి. తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2024 డిసెంబర్ 7న ఇదే పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న మిగతా .. 2లో..

# వేతనం ఆధారంగా హెచ్-1బీ..

## 'లాటరీ'లో మార్పులపై ఫైనల్ రివ్యూ..




**విశ్వం వాయిస్ న్యూస్ :** విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా సిద్ధమైన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా మిగతా .. 2లో..

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 24 డిసెంబర్ 2025




www.viswamvoice.com

# ఆదర్శ్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## అలరించిన క్రీస్తు జనన సందేశ నాటిక






**గొల్లప్రోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల నందు మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలలో భాగంగా కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు హాజరయ్యారు. కళాశాల విద్యార్థులు పలు క్రిస్మస్ అభినయ గీతాలను ఆలపించి, క్రీస్తు జనన విధానాన్ని తెలియజేసేటువంటి నాటికను ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు మాట్లాడుతూ



క్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన ప్రేమ, కరుణ, త్యాగాలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జనన దృశ్యరూపాన్ని ఏర్పాటు చేయగా, చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి భారీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం, ఆదర్శ్ కళాశాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల నందలి వర్కర్స్‌కు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్, బీటెక్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ వై వివన్ రాజశేఖర్,డీన్ ఎస్.వి.ఆర్కే రావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు

## పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్ - ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలోని యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను కూడా అందించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు టెక్ విద్యార్థులు క్వాంటం, ఏఐ రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతోపాటు... పాఠశాల స్థాయి నుంచే క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను ఐఐటీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా తయారు చేసిన యాక్షన్ ప్లాన్ ను ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...' 'ఏపీలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రైవేట్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన ఉండాలి. 7,8,9 తరగతుల చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇందుకోసం పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయండి. దీని కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. ఆ సమ్మిట్ లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయి. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్ హ్యాన్స్ డ్ లెర్నింగ్ వేదికను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. 2026 జనవరి నెలాఖరు లోగా క్వాంటం టెక్నాలజి లో నైపుణ్యాలు కల్పించేలా పాఠ్యాంశాల రూపకల్పన జరగాలి. వివిధ ఐఐటీలు క్వాంటం విషయంలో చేస్తోన్న అధ్యయనాలను కూడా పరిశీలించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఈ సమావేశంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు... ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్స్ డైరెక్టర్‌గా

# బాధ్యతలు స్వీకరించిన మాలకొండయ్య



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సివిల్ సప్లయ్స్ డైరెక్టర్‌గా నియమించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య మంగళవారం విజయవాడ లోని రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఎండి ఢిల్లీ రావు చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అందరికీ ఈ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనకు ఈ భాద్యత ఇచ్చిన సందర్భంగాపలువురికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై స్పందిస్తున్న 'పంతం'



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో వీధి దీపాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల ఇబ్బందులను రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి జనసైనికులు తీసుకెళ్లగా దీనిపై తక్షణం స్పందించి సంబంధిత గ్రామపంచాయతీ అధికారికి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిపై కార్యదర్శి శ్రీ తురంగేశ్వర నగర్ రహదారి నందు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వీధి దీపాలకు తరుదు స్పైనల్, కంట్రోల్ స్విచ్ వేయించడం జరిగింది. అల్లూరి సీతారామరాజు కాలనీ, సత్య దుర్గా నగర్ కాలనీలలో కొత్త వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. జన సైనికులు చెప్పిన వెంటనే ప్రజల యొక్క కష్టాలపై స్పందించిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.నాగఫణి బాబు, లైన్ మాన్ వెంకట కుమార్, ఎలక్ట్రీషన్ సూరిబాబు, జనసేన నాయకులు మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము, శాండీ, బొందల చిన్న, పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక రంగానికి రామ్ కుమార్ ఇతోధిక సేవలు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా హిందూ ఆధ్యాత్మిక రంగానికి భారతీయ జనతా పార్టీ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ ఇతోధిక సేవలను అందిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వందేమాతరం ఫౌండేషన్ తరఫున లక్షలాది రూపాయలను వెచ్చించి సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహించడంతో పాటు దానికి అదనంగా ప్రత్యేకించి హిందూ ఆధ్యాత్మిక రంగానికి కూడా తన ఈ సేవా పరంపరను కొనసాగిస్తూ వస్తున్నారు. హిందూ సమ్మేళనాలను నిర్వహించడం, ఆ సభలను ప్రోత్సాహించడం, వాటికి ఆర్థిక తోడ్పాటును అందించడం, తానూ భాగస్వామి కావడం, ఆధ్యాత్మిక ధర్మాన్ని ఉపదేశించడం... మత మార్పిడులను నిరోధించడం, మత సామరస్యానికి క ృషి చేయడం... ఇలా పలు కార్యక్రమాల్లో ఆయన క్రియాశీలకంగా భాగస్వామి అవుతున్నారు. ఈ క్రమంలో ధనుర్మాసం సందరేగా జిల్లాలోని రౌతులపూడి మండలంలోని గుమ్మరేగుల, ఎస్.అగ్రహారం, లచ్చిరెడ్డిపాలెం, గంగవరం, ములగపూడి, రౌతులపూడి గ్రామాల్లో మంగళవారం నాటి నగర సంకీర్తనల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా ప్రతీ గ్రామాన్నీ ఆయన సందర్శించి నగర సంకీర్తనలను నిర్వహిస్తున్న గ్రామాలకు హనుమాన్ జెండాలను అందజేశారు. అలాగే ఎస్.అగ్రహారం గ్రామ దేవాలయానికి రూ. 15,000 విలువ చేసే మైక్ సెట్‌ను బహూకరించిన ఆయన తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఇలా ఇప్పటికి ఆయన ఈ జిల్లాలో ఏయే గ్రామాల్లోనైతేనేం సుమారు 70 మైక్ సెట్లను బహూకరించారు. ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయాలును గుప్తంగా అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధార్మిక వాతావరణాన్ని స ృష్టించడంలో చిలుకూరి రామ్ కుమార్ తన వంతు పాత్రను పోషిస్తున్నారు. ఆయన నిర్మాణాత్మక ప్రోత్సాహం, భాగస్వామ్యంతో ధనుర్మాస పూజా కార్యక్రమాలు కూడా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# ముగిసిన చదరంగం పోటీలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరంలోని కాల్ ఫ్యూజన్ చెస్ అకాడమీలో ఆదివారం క్లాసికల్ చదరంగ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో షణ్ముఖ సాయిష్ ప్రథమ బహుమతి, రామిరెడ్డి ద్వితీయ, శ్రీ నికేష్ తృతీయ బహుమతులు సాధించారు. అండర్-7,9,11,13,15, ఓపెన్ విభాగాల్లో మొత్తం ఏడు రౌండ్లలో ఈ పోటీలు జరిగాయి. రాపిడ్ పోటీలకు భిన్నంగా క్లాసికల్ ఫార్మేట్‌లో పోటీలు నిర్వహించడం వలన క్రీడాకారులకు సాధన చేయడం సులభం అవుతుందని అలాగే తమ ఆటను మెరుగుపరుచు కునేందుకు ఉపయోగపడతాయని అకాడమీ డైరెక్టర్ కుమార్ విత్తనాల తెలిపారు.

**విజేతలు వివరాలు**

ఓపెన్ లో:ప్రథమ స్థానం షణ్ముఖ సాయి,ద్వితీయ స్థానం రామిరెడ్డి , తృతీయా స్థానం జె శ్రీ నికేష్,చతుర్ధ స్థానం ఆనాపు శశాంక్,పంచమ స్థానం జె కార్తీక్,అండర్ 7: కేతన్ సాయి శ్రేయాన్స్, ఎస్వీర్ గౌతమ్,అండర్9: మోక్ష సత్య ఆద్య, దేవ హర్ష సాయి , అండర్ 11: తీగల తన్మయి, సాత్విక్ వర్మ,అండర్13: లక్ష్మీ సాయి త్రినాద్, హేమచంద్. అండర్15: నాగ సాయి ఆశ్లేష విజేతలు నిలిచారు.

### జిల్లా తెదేపా అధ్యక్షులు బొడ్డుకు

# అభినందనలు తెలిపిన నీరుకొండ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన బొడ్డు వెంకట రమణ చౌదరికి భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం రాజమహేంద్రవరం రుడా చైర్మన్ తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజానగరం నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఇటీవల నూతనంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, బొడ్డు వెంకటరమణ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

### మానవియ ఆశ్రమంలో

# మాజీమంత్రి చెల్లుబోయిన జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నామవరం గ్రామంలో ఉన్న మానవియ ఆశ్రమంలో మాజీ మంత్రి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ జన్మదినం సందర్భంగా కుమారుడు చెల్లుబోయిన నరేన్ చేతులమీదుగా కేక్ కటింగ్ చేసిన అనంతరం వృద్ధులకు, వితంతువులకు, అనాథలకు భోజన సమర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాపరాజు ఆధ్వర్యంలో ధవలేశ్వరం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు. ఆశ్రమం అధ్యక్షులు తానేటి శ్రీనివాసరావు ఈ కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

### అర్హులైన అందరికీ

# అక్రిడిటేషన్ అందిస్తాం..

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసింది

ఒక్కో ఇటుక పేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెడుతున్నాం

సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ స్టేట్‌గా నిలబెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తోందని సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంగళవారం సమచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, గత ప్రభుత్వ వైఫల్యాల గురించి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాబిన్నం చేసి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందన్నారు. మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే 32% అదనంగా అప్పులు చేసిందని స్వయంగా కాగ్ నివేదికలో స్పష్టంగా పేర్కొందన్నారు. గత ప్రభుత్వం బడ్జెట్‌కు వెలుపల, కార్పొరేషన్ల పేరుతో విచక్షణారహితంగా అప్పులు చేసిందని అన్నారు.. అప్పు తెచ్చిన నిధులను మూలధన వ్యయం (%ఝుజూఖ్ఖీశ్రీ జుఇజూవఅఒఖ్బతీవ%) కోసం కాకుండా కేవలం ఇతర ఖర్చులకే వినియోగించారని తెలిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఏ నాగరికత అభివృద్ధి అయినా రోడ్లపై కనిపిస్తుందని అంటారని, కానీ గత ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులను, కొత్త రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. డ్రైనేజీ కాలువలు, కాలువల నిర్వహణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, దీనివల్ల వ్యవసాయ రంగం కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రాజెక్టులను గత ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపివేసిందన్నారు. చింతలపూడి ప్రాజెక్టు 7-8 వేల కోట్లతో పూర్తి అయ్యే అవకాశం ఉన్నా అప్పటికే 4 వేల కోట్లు ఖర్చు చేసినా, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారనే కారణంతో నిలిపివేశారన్నారు. దీనివల్ల 2.5 లక్షల ఎకరాల సాగు నీరు, లక్షల మందికి తాగు నీరు అందకుండా పోయిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం 18 నెలల కాలంలో దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో ఒక్కరికే చదువుకునే ఆడ పిల్లలకు ఆర్థిక సాయం అందిస్తే, కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఆడ పిల్లలు ఉంటే అంతమందికీ "తల్లికి వందనం" పథకాన్ని వర్తింపజేస్తోందన్నారు.

**మీడియా అక్రిడిటేషన్ పై ప్రభుత్వం నిర్ణయాలు:**

ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో జర్నలిస్టుల, మీడియా సంస్థల బాధ్యత చాలా కీలకమని ప్రభుత్వం గుర్తిస్తోందన్నారు. గత ప్రభుత్వ కాలంలో (2019-2024) అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య 22,000 నుండి 12,000 కు తగ్గించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. సోషల్ మీడియా, యూట్యూబర్లకు కూడా అక్రిడిటేషన్ ఇచ్చే అంశంపై అధ్యయనం చేయడానికి ఒక కమిటీని వేశారన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పాలసీలను పరిశీలించి అక్రెడిటేషన్ కార్డుల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశించారన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి క్యాబినెట్ ఆమోదం పొంది, ఇప్పటికే జీవో విడుదలయింది.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది చాలా కాలంగా ఉన్న డిమాండ్. 2014-2019 మధ్య కాలంలో భూ కేటాయింపులకు సంబంధించి కొన్ని జీవోలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరియు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారు. కార్యక్రమంలో సీఆర్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఐవీ సుబ్బారావు, కంచల జయరాజు, సోమ సుందర్, దాసరి నాగరాజు, ఏచూరి శివ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

# వైసీపీ టచ్ చేయకూడని సబ్జెక్టులు..

అదే విధంగా పవన్ కళ్యాణ్ ఇష్యూ కూడా వైసీపీకి ఇబ్బందిగానే ఉందని చెప్పాలి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు అయిదేళ్ల కాలంలో టీడీపీని ఎలా టార్గెట్ చేసిందో దాని కంటే ఎక్కువగా పవన్ ని టార్గెట్ చేసింది. ఏపీలో వైసీపీ ఒక ప్రత్యేకమైన పార్టీ. ఆ పార్టీ ప్రత్యేక సందర్భంలో ఏర్పాటు అయింది. అలాగే ఈ రోజుకీ కొనసాగుతోంది. చాలా ప్రత్యేకతలు వైసీపీలో ఉన్నాయి. ఏ పార్టీతోనూ పొత్తులు లేని పార్టీ. అయితే వైసీపీకి ఎవరూ మిత్రులు లేరని ఉండరని ప్రత్యర్ధులు విమర్శలు చేస్తూ ఉంటారనుకోండి. వైసీపీది యాంటీ కాంగ్రెస్ స్టాండ్. సాధారణంగా రాజకీయ పార్టీలు కాలానికి తగిన విధంగా తమ ఆలోచనలు మార్చుకుంటాయి. ఇక్కడా వైసీపీ డిఫరెంట్ అని చెప్పాలి. వైసీపీ అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా ఒంటరే. ఏ ఒక్క పార్టీ పక్కన చేరదు. మాట సాయం ఉండదు, వైసీపీ ఒంటి స్తంభం మేడ మాదిరిగా అధినాయకుడి ఇమేజ్ తో ఆయన ప్రజాకర్షణతో ఆయన ఆలోచనలతో నడిచే పార్టీగా ఉంటూ వస్తోంది.

**దెబ్బ కొట్టేశాయి :**

ఒక రాజకీయ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినపుడు కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. అది అనివార్యం కూడా. అయితే ఆ నిర్ణయాల వల్ల ఫలితాలు తేడా కొడితే ఇక వాటి జోలికి వెళ్లదు, ఎందుకంటే అపుడే విషయం మొత్తం అర్ధమవుతుంది. అలా వైసీపీ గురించి తీసుకుంటే కొన్ని విషయాలు ఆ పార్టీని ఇబ్బంది పెట్టి ఏకంగా 11 సీట్లకే పరిమితం చేశాయి. ఇందులో ప్రాంతం, సామాజిక పరిస్థితులు ఇతర రాజకీయ అంశాలు కూడా ఉన్నాయి. అలా అమరావతి రాజధాని విషయం తీసుకుంటే ఇది వైసీపీకి బాగా ట్రబుల్ ఇచ్చింది. మూడు రాజధానులు అంటూ వైసీపీ తన పదవీ కాలంలో చేసిన విన్యాసాల మూలంగా ఇటు కోస్తా అటు ఉత్తరాంధ్రా మరో వైపు రాయలసీమలో కూడా దెబ్బ పడింది అని విశ్లేషణలు ఉన్నాయి.

**పవన్ ఇష్యూతో :** అదే విధంగా పవన్ కళ్యాణ్ ఇష్యూ కూడా వైసీపీకి ఇబ్బందిగానే ఉందని చెప్పాలి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు అయిదేళ్ల కాలంలో టీడీపీని ఎలా టార్గెట్ చేసిందో దాని కంటే ఎక్కువగా పవన్ ని టార్గెట్ చేసింది. అయితే పవన్ వెనక ఒక బలమైన సామాజిక వర్గం ఉందని అది హర్ట్ అవుతోందని మరచింది. ఇక పవన్ విమర్శలు చేసినా హుందాగా తిప్పికొట్టాల్సి ఉండేది. అదే సమయంలో ఎంతో కొంత లైట్ తీసుకునే వ్యూహాన్ని అనుసరించాల్సి వచ్చింది. అలా కాకుండా ఆయనను ముందు పెట్టి టార్గెట్ చేసేలా వ్యవహరించడంతో ఒక అతి పెద్ద సెక్షన్ వైసీపీకి యాంటీ అయ్యారు అని అంటారు.

**అభివృద్ధి విషయంలో :** వైసీపీ హయాంలో అభివృద్ధి చేయలేదు అని కాదు కానీ ఎక్కువగా సంక్షేమం గురించే ఆలోచించింది. ఇక టీడీపీ కూటమి వచ్చాక పెట్టుబడులు తెస్తున్నారు, అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. ఈ విషయంలో లోపాలు ఏమైనా ఉంటే కనుక వాటిని ప్రస్తావించి అంతటితో సరి పెట్టవచ్చు కానీ ఎక్కువగా ఫోకస్ పెట్టి విమర్శల దాడి చేస్తే వైసీపీ అభివృద్ధి నిరోధకమైన పార్టీగా జనాల్లో ముద్ర పడుతుంది అని అంటున్నారు.

**సున్నితమైన అంశాలలో :** అదే విధంగా మతపరమైన సున్నితమైన అంశాలలో కూడా వైసీపీ నేతలు ఎక్కువగా మాట్లాడకపోవడమే మేలు అని అంటున్నారు. అవి జనంలో సెంటిమెంట్ గా ఉంటాయి. ఆ టాపిక్ ని తీసుకుని వచ్చేటపుడు అన్ని రకాలైన విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. మరి ఇవన్నీ మానేస్తే వైసీపీ ఏమి మాట్లాడాలి అంటే వైసీపీ మార్క్ అభివృద్ధి అజెండాను జనం ముందు ఉంచడం తో పాటు తాము చేసిన సంక్షేమం గురించి జనంలో అధికంగా ప్రచారం చేసుకోవడం మళ్ళీ తాను పవర్ లోకి వస్తే ఏమి చేస్తామన్నది సవివరంగా వివరించేందుకే ఎక్కువ టైం వెచ్చిస్తే మంచిదని అంటున్నారు. ఎందుకంటే ఇపుడు ఏపీ



ప్రజలు కూటమి పాలన చూస్తున్నారు, అంతకు ముందు వైసీపీ ఏలుబడిని చూశారు దాంతో వారు తమకు ఏమి కావాలో నిర్ణయించుకోగలరు, అయినా సరే ఒక పార్టీగా వైసీపీ తన గురించి ఎక్కువగా చెప్పుకోవడం ప్రత్యర్థుల మీద విమర్శల దాడి తగ్గించడమే మేలు అని అంటున్నారు. లేకపోతే బూమరాంగే అని కూడా విశ్లేషణలు అయితే ఉన్నాయని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

## టీటీడీ కల్తీ నెయ్యి కేసు..

# టీడీపీ మంత్రి, ఎమ్మెల్యే విచారణ?!



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో టీడీపీ మంత్రి, ఎమ్మెల్యేను సీబీఐ సిట్ ప్రశ్నించే అవకాశం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పట్లో టీటీడీ బోర్డు సభ్యులుగా పనిచేసిన ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రి, ఎమ్మెల్యేను సీబీఐ సిట్ ప్రశ్నించనుందని ప్రచారం జరుగుతోంది. టీటీడీ బోర్డులో పనిచేయడమే కాకుండా అప్పట్లో నెయ్యి సరఫరాకు సిఫారుసులు చేసిన కమిటీలో మంత్రి, ఎమ్మెల్యే ఉండటంతో ఆ ఇద్దరిని ప్రశ్నించే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే కమిటీలో సభ్యుడైన టీటీడీ మాజీ సభ్యుడు, ఏపీ లిక్కర్ స్కాం నిందితుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డిని సీబీఐ సిట్ ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వానికి చెందిన ఇద్దరు ముఖ్యనేతలను ప్రశ్నించే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. గత ప్రభుత్వంలో టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటన చేయడం పెను సంచలనమైంది. దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తుల మనోభావాలకు చెందిన ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కూడా సీరియస్ అయింది. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌తో ప్రత్యేక దర్యాప్తునకు సీబీఐని సుప్రీం ఆదేశించింది. సుప్రీం ఆదేశాలతో రంగంలోకి దిగిన సీబీఐ సిట్ అధికారులు టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారని ఉత్తరాఖండ్ కు చెందిన భోలెబాబా డెయిరీతోపాటు ఆ సంస్థతో వ్యాపార లావాదేవీలను నిర్వహించిన పలువురిని అరెస్టు చేసింది. ఇక ఇదే కేసులో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వద్ద గతంలో పనిచేసిన చిన్నఅప్పన్న అనే వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలోనే టీటీడీ మాజీ సభ్యుడైన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి సోమవారం విజయవాడ జిల్లా జైలులో సీబీఐ ప్రశ్నించింది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిబంధనలను పక్కనపెట్టి తమకు అనుకూలంగా ఉన్నవారికి టెండర్ దక్కించుకోడానికి ఒక టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేసిందని చెబుతున్నారు. ఇందులో టీటీడీ బోర్డు సభ్యులుగా అప్పట్లో పనిచేసిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డితోపాటు ప్రస్తుత సమాచార శాఖ మంత్రి పార్ధసారథి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉన్నారు. ఈ ముగ్గురుతోపాటు మరికొందరు అధికారులు సిఫార్సుల కమిటీలో చోటు దక్కించుకున్నట్లు చెబుతున్నారు. ఈ కమిటీ సూచనలతోనే ప్రతిరోజూ నెయ్యి సేకరణకు కాంట్రాక్టు సంస్థను ఎంపిక చేశారని అంటున్నారు. ఈ కారణంగా సిఫార్సుల కమిటీలో సభ్యుడైన చెవిరెడ్డిని సీబీఐ ప్రశ్నించిందని చెబుతున్నారు. సుమారు నాలుగు గంటల పాటు చెవిరెడ్డిని విచారించిన సీబీఐ సిట్ అధికారులు, ఆయన చెప్పిన సమాచారాన్ని నమోదు చేసుకున్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కూడా ప్రశ్నిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే ఇన్నాళ్లు టీటీడీ కల్తీ నెయ్యి కేసులో అధికార పార్టీకి సెగ తగిలే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంలో ప్రతిపక్ష వైసీపీ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిందని అంటున్నారు. ప్రస్తుతం అధికార పార్టీ మంత్రి, ఎమ్మెల్యేను ప్రశ్నించే పరిస్థితి వస్తే.. వారు చెప్పే సమాచారం ఆధారంగా తాము కూడా బయటపడే అవకాశాలు లభిస్తాయని వైసీపీ నేతలు భావిస్తున్నట్లు చెబుతున్నారు.

# జగన్ బర్త్ డే వేళ రప్పా.. రప్పా..



ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ సీజ్ గోదావరి జిల్లాల్లో పెను సంచలనంగా మారిన 'రప్పా రప్పా' ఫ్లెక్సీ ఉదంతానికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. గోదావరి జిల్లాల్లో పెను సంచలనంగా మారిన 'రప్పా రప్పా' ఫ్లెక్సీ ఉదంతానికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు.. పార్టీ కార్యకర్తలు.. నేతలు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. తెలుగురాష్ట్రాల్లో మరెక్కడా లేని విధంగా భారీ ఎత్తున ఫ్లెక్సీలతో తమ అభిమానాన్ని ప్రదర్శించే గోదావరి జిల్లాల్లో జగన్ పుట్టిన రోజును పురస్కరించుకొని భారీ ఎత్తున ఫ్లెక్సీల హెూరు కనిపించింది. ఇలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో అత్యంత వివాదాస్పద ఫ్లెక్సీని ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం రామసింగవరం గ్రామానికి చెందిన జగన్ అభిమానులు ఏర్పాటు చేశారు. షాకింగ్ వ్యాఖ్యలతో కూడిన ఈ పోస్టర్ హాట్ టాపిక్ గా మారింది. హ్యాపీ బర్త్ డే జగనన్నా పేరుతో జగన్ ఫోటోలతో పాటు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫోటోను ఇందులో ఏర్పాటు చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసే ముగ్గురు అభిమానులు సైతం తమ ఫోటోల్ని ఈ ఫ్లెక్సీలో ప్రింట్ చేయించుకున్నారు. ఈ ఫ్లెక్సీలో.. "2029లో 88 మ్యాజిక్ ఫిగర్ దాటగానే గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని" అంటూ పేర్కొన్నారు. ఈ ఫ్లెక్సీ సదరు గ్రామంలో సంచలనంగా మారింది. దీనిపై పలువురు అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. పలువురు గ్రామస్థులు.. టీడీపీ నేతలు పోలీసులకు ఈ ఫ్లెక్సీ మీద ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఫ్లెక్సీని తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లకు చెందిన రాయల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ లో తయారు చేసినట్లుగా గుర్తించారు. దీంతో ఈ ఫ్లెక్సీని తయారు చేసిన ప్రింటర్స్ తో పాటు.. దాన్ని ఏర్పాటు చేసిన ఆరుగురి పైనా కేసు నమోదు చేశారు. ఈ ఫ్లెక్సీని తయారుచేసిన ప్రింటింగ్ ప్రెస్ ను సీజ్ చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీని ప్రింట్ చేసినందుకు ఈ చర్య తీసుకున్నట్లుగా ద్వారకా తిరుమల ఎస్ఐ వెల్లడించారు.

## తలనొప్పులు తరచుగా

# ఎందుకు వస్తాయో తెలుసా?

## హెల్త్ వాయిస్



ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, తలనొప్పికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ సమస్య తగ్గుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.. తలనొప్పి ప్రతి ఒక్కరినీ ఏదో ఒక సమయంలో ఇబ్బంది పెడుతుంది. తలనొప్పికి కారణాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారవచ్చు. ఇది ఒక సాధారణ సమస్యగా మారింది. వాతావరణంలో మార్పులు కూడా తలనొప్పికి కారణమవుతాయి. నిద్ర లేకపోవడం, జీవనశైలి అలవాట్లు సరిగా లేకపోవడం, డీహైడ్రేషన్, అధికంగా మద్యం సేవించడం, ఒత్తిడి కూడా తలనొప్పికి కారణమవుతాయి. తరచుగా ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. చాలా మంది తలనొప్పిని వదిలించుకోవడానికి వివిధ నివారణలను ప్రయత్నిస్తారు. వారు నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. ఎక్కువగా బాధపడేవారు వైద్యుడిని సంప్రదిస్తారు. అయితే, నిపుణుల అభిప్రాయం ప్రకారం, తలనొప్పికి కొన్ని సాధారణ కారణాలు జీవనశైలికి సంబంధించినవి. అవి ఏమిటో తెలుసుకుందాం..

**నిర్జలీకరణం:**

మీకు స్పష్టమైన కారణం లేకుండా తలనొప్పి వస్తుంటే, మీరు రోజువారీ నీటి తీసుకోవడం తనిఖీ చేసుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. నీళ్ళు సరిగ్గా తాగకపోవడం కూడా తలనొప్పికి కారణమవుతుందని వారు అంటున్నారు.

**క్రమరహిత ఆహారపు అలవాట్లు:**

భోజనం దాటవేయడం వల్ల కూడా తలనొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. తరచుగా తలనొప్పితో బాధపడేవారు దీని గురించి తెలుసుకోవాలి. కార్బోహైడ్రేట్లు, స్వీట్లు తిన్న తర్వాత కొంతమందికి తలనొప్పి రావచ్చని నిపుణులు గమనిస్తున్నారు. ఇది మీకు జరిగితే, ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

**నిద్ర లేకపోవడం:**

తగినంత నిద్ర లేకపోవడం లేకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. పడుకునే ముందు పళ్ళు తోముకోకపోవడం, పడుకునే ముందు గట్టి ఆహారం నమలడం వల్ల కూడా తలనొప్పి వస్తుందని వారు అంటున్నారు. ఇంకా, సరిగ్గా లేని దిండు భుజం, మెడ కండరాలపై ఒత్తిడి తెస్తుంది. దీనివల్ల తలనొప్పి వస్తుంది.

**ఆరోగ్య సమస్యలు:**

జలుబు, అలెర్జీలు, వాయు కాలుష్యం వల్ల కలిగే శ్వాస సమస్యలు కూడా తలనొప్పికి కారణమవుతాయని నిపుణులు అంటున్నారు. ఇంకా ఒత్తిడి, ఆందోళన హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతాయి. దీని వలన కూడా తలనొప్పి వస్తుంది.

**తలనొప్పిని ఎలా వదిలించుకోవాలి**

తలనొప్పి వచ్చినప్పుడు నీరు పుష్కలంగా తాగాలని నిపుణులు అంటున్నారు. చెవులు, నుదురు, తల ఉన్న ప్రాంతాన్ని మసాజ్ చేయడం మంచిదని చెబుతున్నారు. ముక్కు పై నుండి క్రిందికి మసాజ్ చేయడం వల్ల తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. చెవుల వెనుక మసాజ్ చేయడం కూడా కొంత ఉపశమనం కలిగిస్తుంది. శ్వాస వ్యాయామాలు తలనొప్పిని తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. కుర్చీలో కూర్చున్నప్పుడు మీ వీపును నిటారుగా ఉంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మీ పాదాలు నేలకు సమాంతరంగా ఉండాలని కూడా వారు సిఫార్సు చేస్తున్నారు. నిద్రపోయే ముందు ధూమపానం, మద్యం సేవించడం మానేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# కోనసీమలో ప్రారంభం కానున్న సంక్రాంతి సంబరాలు

## జనవరి 11 నుంచి 13 వరకు గోదావరి ట్రోఫీ ఉత్సవాలు : జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ సంక్రాంతి సంబరాలు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఉత్సవాలను జనవరి 11 నుంచి 13వ తేదీ వరకు అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆర్డీవోలు, పర్యాటక, జలవనరులు, పోలీస్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి, కోనసీమ సంక్రాంతి సంబరాల ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. జనవరి 11వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఆత్రేయపురం కాలువ లాకుల వద్ద ఈత పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.8 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6 వేలు, త ృతీయ బహుమతిగా రూ.4 వేలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అదే రోజు ఉదయం 9 గంటల నుంచి ఆత్రేయపురం ప్రధాన రహదారిపై రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. వీటిలో ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, త ృతీయ బహుమతిగా రూ.5 వేలు ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 100 మంది మహిళలు రంగోలి పోటీలకు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. జనవరి 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆత్రేయపురం కెనాల్ వద్ద గాలిపటాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4 వేలు, త ృతీయ బహుమతిగా రూ.3 వేలు అందజేస్తామని చెప్పారు. జనవరి 12, 13 తేదీల్లో ఆత్రేయపురం కాలువ లాకుల డౌన్ స్ట్రీమ్‌లో ఉచ్చిలి దేవాలయం నుంచి బ్రిడ్జి వరకు గోదావరి ట్రోఫీ డ్రాగన్ బోట్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 28 బ ృందాలు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన బ ృందానికి రూ.2 లక్షలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బృందానికి రూ.లక్ష బహుమతి అందజేస్తామని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జనవరి 11వ తేదీ రాత్రి 7 గంటలకు ఆత్రేయపురం హైస్కూల్ మైదానంలో సినీ ఆర్కెస్ట్రా కార్యక్రమం, జనవరి 12వ తేదీ రాత్రి 7 గంటల నుంచి బ్యాండ్ షెహరి మ్యూజికల్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల భద్రత ద ృష్ట్యా రెండు స్పీడ్ బోట్లు, రెండు జెట్ స్పీడ్ బోట్లు ఏర్పాటు చేయాలని, పార్కింగ్, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ జామ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య పనులు నిరంతరం నిర్వహించాలని సూచించారు. ఈత పోటీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా క్రీడాభివ ృద్ధి సంస్థ పర్యవేక్షణలో డ్రిల్ మాస్టర్లను నియమించాలని, మత్స్యశాఖ ద్వారా లైఫ్ జాకెట్లతో మూడు పడవలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలను స్పేస్ మీడియా ద్వారా డాక్యుమెంటేషన్ చేయాలని, ఆత్రేయపురం-వాడపల్లి గ్రామాల విశిష్టతపై ఆడియో సాంగ్ రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. అతిథుల వసతి కోసం రావులపాలెం సీఆర్‌సీ సిరి గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తపేట ఆర్డీఓ పి. శ్రీకర్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, డీఎస్పీ ఏ.మురళీమోహన్, ఎంపీడీవో వెంకట రామన్, మత్స్యశాఖ ఏడీ వర్ధన్, జలవనరుల శాఖ ఎస్సీ గోపి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 104 ఎంఎంయూ ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద ధర్నా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ధర్నా చౌక్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. దుర్గాప్రసాద్, నూకల బలరాం మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఉద్యోగులకు సమస్యలు పెరిగిపోయాయని ఎన్నిసార్లు యాజమాన్యాన్ని కలిసి సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేసిన ఫలించలేదు. కావున తప్పని పరిస్థితుల్లో 104 ఉద్యోగులు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి వచ్చింది. డిసెంబర్ 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు ముందస్తు నోటీసులు జారీ చేసి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తున్న ఉద్యోగులకి సిఐటియు తరుపున విప్లవ అభినందనలు తెలియజేస్తూ వీరి సమస్యలు పరిష్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడతారని హెచ్చరించారు. ఇప్పటికైనా యాజమాన్యం వీరి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు కల్పించుకుని వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్స్.1. భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలను చెప్పండి చెల్లించాలి. దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చేయాలి 2. తొలగించిన క్యాజువల్ లీవులు పునారిద్దరించాలి. అన్ని ప్రభుత్వ సెలవలు 104 ఉద్యోగులకి కూడా వర్తింప చేయాలి 3. భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యల మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలి. 4. తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలి. ఇప్పుడున్న పూల్ విధానము సరైనది కాదు కావున పునరాఆలోచన చేయాలి. 5. 104 లో పని చేస్తూ 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్లకు స్లాబ్ అమలకి చర్యలు తీసుకోవాలి. 6. 104 ఉద్యోగులు కి నియమాక పత్రాలు 7 నెలలు పూర్తయిన ఇప్పటివరకు భవ్య యాజమాన్యం అందజేయలేదు. వెంటనే ఏర్పాటు చేయాలి. 7. 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ జీవో నెంబర్ 7 ప్రకారం 18500 వేతనాలు ఇవ్వాలి. అవి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. 8. ఉద్యోగులకి జీతభత్యాలు వివరాలు తెలిపే ప్లే స్లిప్పులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. 9. ప్రజలకు మందులు 104 వాహనంలో తగినన్ని సరఫరా చేయాలి. 10. డీఈఓ లతో మెడిసిన్స్ ఇప్పించే పద్ధతిని నిలుపుదల చేసి ఫార్మాసిస్టులచే మందులు సరఫరా చేయాలి. 11. పాత యాజమాన్యం అరవిందోచెల్లించవలసిన బకాయి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. 12. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి ఇచ్చిన శోకస్ నోటీసును వెనక్కి తీసుకోవాలి. ఈ ధర్నాలో 104 ఉద్యోగుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నక్క రుద్రప్రసాద్, మల్లవరపు జగ జీవన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వనచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి టి.ఆనంద రావు, ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రధాన పోలీస్ కార్యాలయం నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం (ఏ ఆర్) ఆవరణలో మంగళవారం జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి సంయుక్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. డిసెంబర్ 25న జరగనున్న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ వేడుకలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ మాట్లాడుతూ, యేసు క్రీస్తు బోధనలలో ప్రధానమైనవి శాంతి, ప్రేమ అని కొనియాడారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని అనుసరించి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజల రక్షణ కోసం పాటుపడుతుంటారని, ఇలాంటి వేడుకలు వారిలో మానసిక ఉల్లాసాన్ని నింపుతాయని తెలిపారు. క్రీస్తు జీవితంలో కరుణ, దయ, త్యాగం, ఎదుటి వ్యక్తుల పట్ల చూపిన అచంచలమైన ప్రేమ వంటి లక్షణాలు పోలీసుల విధి నిర్వహణలోనూ ప్రతిబింబిస్తాయన్నారు. పోలీసులు ప్రజాక్షేత్రంలో పని చేస్తున్నప్పుడు క్రీస్తు బోధనలను అనుసరించి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని గుర్తుచేశారు. ముఖ్యంగా క్లిష్ట సమయాల్లో తమ కుటుంబాల గురించి ఆలోచించకుండా సమాజ శ్రేయస్సు కోసం ముందుండి సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ వేడుకలలో పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం జిల్లా ఎస్పీ , ఇతర పోలీస్ అధికారులు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత సిబ్బంది ఏర్పాటు చేసిన విందులో జిల్లా ఎస్పీ, ఉన్నత అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్ కే ప్రసాద్, రామచంద్రపురం డిఎస్పి రఘువీర్, ఏఆర్‌డిఎస్ పి.సుబ్బరాజు, ఏఆర్ఆర్ఐ కోటేశ్వరరావు, ఏఆర్ఆర్ఐ బ్రహ్మానందం , ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పనిచేసిన ఆరు నెలల బకాయిలు 5,66,000 నేటికీ ఇవ్వలేదు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్కే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ద్వారా లీజుకు తీసుకున్న లహరి ఇన్ఫ్రా సూర్యోదయ కంపెనీ కాంట్రాక్టర్ పిల్ల సంతోష్ కుమార్ నేటికీ మాకు 5,65,000 వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని గత ఆరు నెలకాలంగా వేతనాలు అడిగితే బెదిరింపులు చేస్తూ ఉన్నారని మాకు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో మేము ఉన్నామని ఇక్కడ ఇంజనీర్లు, సివిల్ కాంట్రాక్టర్లు, వర్కర్స్ తో పాటు లీజుకి టిప్పర్లు ఇచ్చి నా వారు కూడా ఉన్నారని ఇంజనీర్ వెంకట్ కుమార్, ప్లాంట్ ఆపరేటర్ శ్రీను, కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లీజుకు తీసుకున్న కాంట్రాక్టర్ సంతోష్ కుమార్ తరచూ వేధింపులు గురి చేస్తున్నారని బకాయిలు వేతనాలు ఇమ్మంటే బెదిరిస్తున్నాడని వారు వాపోయారు. అయితే చాలామందికి కార్మికులకు ఇంజనీర్లకు సంతోష్ కుమార్ డబ్బులు ఇవ్వకుండా సుమారు 5 కోట్ల పైనే బకాయిలు పెట్టారని తెలిపారు వెంటనే బకాయిలు ఇవ్వాలని ఎవరు ప్రశ్నించిన వారిపై రాజకీయంగా గాని రౌడీయిజంగా గాని భయపెడుతూ తప్పుకుంటూ పారిపోతున్నాడని దీనిపై జిల్లా కలెక్టర్కు కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్కు కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఈ నెల 15వ తేదీన వేతనం ఇస్తామని లేబర్ ఆఫీస సమక్షంలో తెలిపిన సంతోష్ కుమార్ పరార్‌లో వేతనాలు ఇస్తామని చెప్పిన అకౌంటెంట్లు చేతులు ఎత్తేసారని అన్నారు. అనంతరం సిఐటియు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ కార్మికులను గత ఆన్లైన్లోగా పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు గుడిచేతున్న వారిపై చట్టరిచే చర్యలు తీసుకోవాలని కార్మికులు ఆవేదన కూడా అర్థం చేసుకోకుండా వారి కష్టాన్ని దోచుకున్న కాంట్రాక్టర్ పల్లా సంతోష్ కుమార్ ను వెంటనే అరెస్ట్ చేసి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని పళ్ళ సంతోష్ కుమార్ చాలామంది కార్మికులకు డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టి ఉన్నాడని గతంలో కలెక్టర్కు పోలీస్ స్టేషన్‌లో కూడా కంప్లైంట్ ఇచ్చామని లేబర్ ఆఫీసర్ కూడా స్పందించాలని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన వారిలో కార్మికుడు అప్పారావు, సూపర్వైజర్ సుభాష్ రాము, సెక్యూరిటీ గార్డు రాజులు ఉన్నారు.

# రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంత కుమారి దంపతులను కలిసిన గంధం పల్లంరాజు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన గంధం పల్లంరాజు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మరియు ఏపీ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి దంపతులను కొత్తపేటలో వారి స్వగృహం నందు కలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లంరాజు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి మరియు భవిష్యత్ కార్యాచరణపై వారి నుంచి దిశానిర్దేశం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్త పదవిని చేపట్టిన పల్లంరాజుని రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి క ృషి చేయాలని ఆకాంక్షించారు.

# అక్షయ సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఊబలంక అయ్యప్ప స్వామి ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన సేవా సంస్థ కార్యక్రమాలు .ప్రత్యేక ప్రతిభావంతులకు వస్త్రాలు బహుకరించి విద్యార్థినీ విద్యార్థులకు, కరాటే విద్యార్థులకు టి షర్ట్స్ వృద్ధులకు దుప్పట్లుపంచి పాత్రికేయ రంగంలో సేవలందిస్తున్న పాత్రికేయ మిత్రులను శాలువాతో సన్మానించి మెమెంటో బహుకరించి సంస్థను ప్రోత్సహించే ప్రతి ఒక్కరిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి విందు భోజనాలు ఏర్పాటు చేసి వార్షికోత్సవం ఆహ్లాదకరంగా నిర్వహించడం జరిగినది.

### రాష్టంలో వివిధ జిల్లాలకు విగ్రహాలు

# కొత్తపేటలో వడయార్ శిల్పాశ్రమం నుండి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజపేయి విగ్రహం అమరావతిలో ఈ నెల 25వ తేదిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివియన్ మాధవ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభఇస్తారు అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం తెలిపారు. 13 అడుగుల కాంస్య విగ్రహం శిల్పి డా.రాజకుమార్ వడయార్ తీర్చిదిద్దరు ప్రారంభం విగ్రహం ధర్మవరం విగ్రహం అదే విధంగా రాష్ట్రం లో వివిధ జిల్లాలకు విగ్రహాలు కొత్తపేటలో వడయార్ శిల్పా శ్రమం నుండి వెళ్లడంతో శిల్పి వడయార్‌ని బిజెపి నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సంపతి కనకేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ పాలాటి మాధవ స్వామి, అన్యం సత్యనారాయణ, ఉద్దరాజు ప్రసాద్ రాజు, కాన్షిరాం, చోడపనీడి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన

# ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ, పేదల వైద్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, మేడిశెట్టి గంగాభవాని (వీరవల్లిపాలెం, అయినవిల్లి) రూ.25,541, అడపా హరిణి (వీరవల్లిపాలెం, అయినవిల్లి) రూ.25,000, బుసిమి రాజకుమార్ (కడలి, రాజోలు) రూ.77,763, పెదపూడి రామక ృష? (కే.పెదపూడి, అంబాజీపేట) రూ.18,992, కడలి శ్రీనివాస్ (పోతుకుర్రు, అయినవిల్లి) రూ.64,846, తుమ్మలపల్లి రత్నావతి (ఈతకోట, రావులపాలెం) రూ.87,226. మొత్తంగా రూ.2,99,368 విలువైన చెక్కులను ముఖ్యమంత్రి మంజూరు చేసినట్లు ఎంపీ హరీష్ తెలిపారు. తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

### కలెక్టర్ చొరవతో

# మస్కట్ నుండి క్షేమంగా స్వదేశానికి..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విదేశీ ఉపాధి నిమిత్తం కాట్రేనికోన కు చెందిన నకిలీ ఏజెంట్ తొత్తరముడి చంటిబాబు మాటలు నమ్మి మస్కట్ దేశం వెళ్లి అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న నల్లా దుర్గ భవానిని జిల్లా కలెక్టర్ డా మహేష్ కుమార్ చొరవతో క్షేమంగా స్వదేశానికి తీసుకురావడం జరిగింది. వివరాలలోకి వెళితే, నల్లా దుర్గ భవాని విదేశీ ఉద్యోగం కోసం 11 ఆగష్టు 2025 న మస్కట్ వెళ్లి అక్కడ మోసపోయి, పని, జీతం, వసతి వంటి అంశాలలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటూ మానసిక, శారీరక ఒత్తిడికి గుర య్యారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదు అందిన వెంటనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా సంబంధిత ఏజెంట్ మస్కట్ ఆఫీస్‌లతో సమన్వయం చేస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. అవసరమైన అన్ని అధికారిక ప్రక్రియలను పూర్తి చేసి, ప్రయాణ ఏర్పాట్లు చేసి నల్లా దుర్గ భవానిని సురక్షితంగా ఇండియాకు తీసుకురా వడం జరిగింది. విదేశీ ఉద్యోగాలకు వెళ్లే వారు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన మార్గాల ద్వారానే వెళ్లాలని, ఎలాంటి మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా ముందుగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ను సంప్రదించి అవగాహన పొందాలని కేంద్రం నోడల్ అధికారి కె. మాధవి, సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ తెలిపారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
బుధవారం, 24 డిసెంబర్ 2025
www.viswamvoice.com


ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# ప్రజా దర్బార్ కార్యక్రమాలు

## కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సూచన మేరకు ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. మంగళవారం కాకినాడ నగరంలోని రేచర్లపేటలో ఉదయం 4, 5, 6, 7, 8 డివిజన్లకు సంబంధించిన అదే విధంగా మధ్యాహ్నం పరలోపేటలోని ఏ.ఎం.జి. స్కూల్ వద్ద 9, 10, 11, 12, 13 డివిజన్లకు సంబంధించి నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ఆయా డివిజన్ల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెన్షన్లు, ఇల్లు-స్థలాల మంజూరు, ఒంటరి మహిళ పెన్షన్ వంటి వ్యక్తిగత సమస్యలతో పాటు డ్రైనేజీ నిర్మాణం, దోమల నివారణ చర్యలు, వీధిలైట్లు సరిగా వెలగకపోవడం, కుక్కల బెడద వంటి పౌర సమస్యలపై పెద్ద సంఖ్యలో ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డివిజన్ వారిగా నాలుగు డివిజన్లకు ఒకే చోట ప్రజా దర్బార్ నిర్వహించే విధానాన్ని ప్రారంభించామని తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, దానికి తగిన పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, స్థానిక నాయకులు అంబటి చిన్న, తుమ్మల సునీత రమేష్, ఒమ్మి బాలాజీ, గాది శివరామకృష్ణ, సికోటి అప్పలకొండ, చింతలపూడి రవి, పోలిపల్లి జగన్, దేవు జయలక్ష్మి, మూగు రాజు, మల్లిపూడి కుమార్, సురుకుర్తి మోహన్, ఎరిపిల్లి రాము, బుంగా నాగరాజు, చోడిపిల్లి సతీష్, కొల్లు కుమారి, వడిసెల దాలమ్మ, మోస పేతురు, బత్తుల భవాని, వాసంశెట్టి చిట్టప్ప, మోస యేసేబు, ప్రేమనందం, తుమ్మల కొండలరావు, మాదే అంద్రియ్య, కర్నీడి వరప్రసాద్, సామంతుల నాగేంద్ర కుమార్, బొంతు ప్రసాద్, బొడ్డుపల్లి నాని, బత్తుల ఉమా, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వార్షిక నేర సమీక్ష



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, కాకినాడ జిల్లాలోని డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓలతో జిల్లాలోని వారి వారి స్టేషన్ పరిధిలలో పెండింగ్ లో ఉన్న వివిధ నేర సంబంధ కేసులు, శాంతి భద్రతలు పరిరక్షణ మరియు వివిధ అసాంఘిక కార్యకలాపాల నివారణకు, కేసుల సత్వర పరిష్కారము గురించి జిల్లా పోలీస్ కార్యాలయములో సంవత్స రాంతపు నేర సమీక్ష నిర్వహించడం జరిగినది. ఈ నేర సమీక్ష కార్యక్రమమునకు కాకినాడ ఎస్డిపిఓ ఏఎస్పి దేవరాజ్ మనీష్ పాటిల్ , కాకినాడ ఎఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి కె.వి.సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పీ కే.శ్రీహరి రాజు, జిల్లా పోలీస్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.ఎన్.మూర్తి, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు అనంతరం క్రైమ్ డిటెక్షన్ లో ప్రతిభ కనబరిచిన వారికి కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

# విద్యార్థుల్లో దేశభక్తి పెంచేందుకు వీర బాల దివస్ కార్యక్రమాలు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థుల్లో దేశభక్తిని పెంచేందుకు వారం రోజులపాటు వీర బాల దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వీర బాల దివస్ జిల్లా కన్వీనర్ కుండల సాయికుమార్ తెలిపారు. మంగళవారం కాకినాడలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో దీనికి సంబంధించి వివరాలు ముందుగా రాష్ట్ర వీర బాల దివస్ కన్వీనర్ రవి కిరణ్, కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావులు వెల్లడించారు. భారతమాత స్వేచ్ఛ కోసం సంస్కృతి రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన సిక్కు 10వ గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు జొరావర్ సింగ్, ఫతే సింగ్ త్యాగనిరతిలను గుర్తించుకొని వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ కన్న మాతృమూర్తులను నమస్కరించుకుంటూ ఈనెల 26న బాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారన్నారు. జనవరి 9 2022 సంవత్సరంలో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసినట్లు పెద్దిరెడ్డి, బిక్కినలు తెలిపారు. జిల్లా కన్వీనర్ కుండల సాయికుమార్ మాట్లాడుతూ జోరావర్, ఫతేల త్యాగం ఆత్మ త్యాగాలను స్మరించుకునేందుకు పలు పాఠశాలలు, కళాశాలలో సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. అప్పటి పాలకుడు మొగల్ పాలకుడు ఔరంగజేబు గురు గోవింద్ సింగ్ ఆచూకీ తెలపమని వారి కుమారులను ఎంతగా హింసించినా వారు ఒత్తిళ్లకు లొంగలేదన్నారు. ఆ చిన్నారులను ఔరంగజేబు సామంతరాజు వజీర్ ఖాన్ హింసించి వారిని బ్రతికుండగానే పాదాల నుంచి మోకాళ్ల వరకు గోడ నిర్మాణం చేసి ఘోరంగా చంపేశారని సాయి కుమార్ చెప్పారు. ఎటువంటి ప్రలోభాలకు బెదిరింపు లొంగకుండా వారి చిరునవ్వుతో ప్రాణాలర్పించి చరిత్రలో మిగిలారని కుండల తెలిపారు. ఈ వారం రోజులపాటు సంతాప సభలు నిర్వహించి వారి త్యాగనిరతులను వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో కో-కన్వీనర్లు ఇమ్మంది పార్థసారథి, గోడి సత్యవతి, అడబాల వీర మోహన్ రావు, జ్యోతుల రాజేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల పరిరక్షణకు పాటుపడతా..

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి ఉద్ఘాటన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఉప ప్రణాళిక ప్రాంత మైదాన గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా తన వంతు కృషిగా పాటు పడతానని చోళ్ల బొజ్జిరెడ్డి ఉదొటించారు. భారత రాజ్యాంగం మిగతా పౌరులకు మాదిరి గానే గిరిజనులకు కల్పించిన చాలా హక్కుల్లో కొన్ని నేటికీ పూర్తిగా అమలు కావడం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. శంఖవరం మండలం పెదమల్లా పురం గిరిజన గ్రామాన్ని మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సందర్శించారు. మా గిరిజన సమస్యలను మా గిరిజన గ్రామాల్లోనే నేరుగా మీకు విన్నవించుకుంటాం. మా గిరిజన ప్రాంతాల్లో ఓసారి పర్యటించాలని ఇటీవల కాలంలో ఆయన్ని కలిసిన కొందరు గిరిజన పెద్దలు విన్నవించారు. దీంతో బొజ్జిరెడ్డి నేటి ఈ పర్యటనతో గిరిజనులతో మమేకం అయ్యారు. పెద్దాపురంలోని రామాలయం, అల్లూరి సీతారామరాజు విగ్రహం కూడలిలో ఆదివాసీ మహాసభ పేరుతో గిరిజనులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొజ్జిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందరేగా ఆయనకు లిఖితంగానూ, మాటల పూర్వంగానూ గిరిజనులు తమ సమస్యల్ని వివరించారు. వివిధ సందర్భాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులను 28 ఏళ్ళుగా గిరిజనులు కోరుతూ వస్తున్న సమస్యలనే బొజ్జిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని 59 గిరిజన గ్రామాల సముదాయాన్ని పెదమల్లాపురం కేంద్రంగా ప్రత్యేక గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలని, తమ గిరిజన గ్రామాలను రంపచోడవరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ - ఐటిడిఎ)లో విలీనం చేయాలనీ, రంపచోడవరంలో ఉన్నట్టే పెదమల్లాపురంలో కూడా ఐటిడిఎను ఏర్పాటు చేయాలని, అలాగే జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల పాలన, షెడ్యూల్డ్ తెగల సంక్షేమాన్ని ప్రోత్సహించడం, గిరిజనుల భూమి, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం, అందుకు గవర్నర్లకు ప్రత్యేక అధికారాలు కల్పించే భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్లో మా 59 గిరిజన గ్రామాలను చేర్చక పోవడం వల్ల వాల్మీకి కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయడం లేదని, మైదాన ప్రాంతేతర గిరిజన గ్రామాల నుంచి మా గ్రామాలకు వచ్చిన గిరిజన కోడళ్ళకు కూడా వాల్మీకి కుల పత్రాలను మంజూరు చేయడం లేదని, దీని వల్ల ఏళ్ళకు ఏళ్ళుగా మా గిరిజన విద్యార్థులు నిత్యం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, 10వ తరగతితో మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఉన్నత చదువులకు వెళ్ళలేక పోతున్నారు. అర్హత ఉన్నవారు కూడా ప్రభుత్వ ఉద్యోగాలను పొందలేక పోతున్నారని గిరిజన పెద్దలు వివరించారు. ఉప ప్రణాళికా ప్రాంతం కావడం వలన గిరిజనుల భూములు ఎవరూ అమ్మకూడదు. ఎవరూ కొనకూడదు 1/70 చట్టం ఇక్కడ వర్తించనందును గిరిజనుల భూములు సులభంగానూ, అక్రమంగానూ మైదాన వాసులకు అన్యాక్రాంతం ఐపోతున్నాయని, అందువల్ల మా ఉప్రప్రణాళికా ప్రాంత మైదాన గిరిజనుల భూములు, భూ హక్కుల పరిరక్షణకు 1/70 చట్టాన్ని వర్తింపచేయాలని ఛైర్మన్ ను కోరారు. ఐతే ఐదో షెడ్యూలు సమస్య కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు దాదాపుగా ఎనిమిది రాష్ట్రాల్లో ఉన్నందున, దానికి తోడు ఈ ఐదో షెడ్యూలు చట్టాన్ని ఎత్తివేసే ఆలోచనలో ప్రభుత్వాలు ఉన్నాయని ఆరోపణలు వస్తుండటం, దీంతో బాటుగా 1/70 సమస్య కూడా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఈ అంశాలకు బొజ్జిరెడ్డి స్పృశించకుండా మిగతా అన్ని అంశాలపై ప్రతిస్పందిస్తూ పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతానన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో తాహసిల్దార్ అల్లాడి తాతారావు, ఎంపీడీవో గుత్తికొండ కిశోర్, ఐ.టి.డి.ఎ, ఆర్.డబ్ల్యూ.ఎస్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో ఒక్క ఇంచు కూడా కంపెనీలకు ఇవ్వం..



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం సర్వేనెంబర్ 184, 185 వలస వాకలపూడికి సంబంధించిన సుమారు పది ఎకరాల ప్రభుత్వం భూమి ఉందని దానిలో ఎటువంటి అక్రమాలు జరగనివ్వమని ఎండిఓ సతీష్ మీడియాతో మాట్లాడుతూ నిన్న హరిత మార్గాలు అభివృద్ధి అనే పేరుతో కోరమండల్ కంపెనీ వారు పరిశుభ్రతంలో భాగంగా శానిటేషన్ కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే వారు హద్దులు దాటిన విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. కోరమండల్ పిఆర్‌ఓకు స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. ఈ రెండు సర్వే నెంబర్లు ఉన్న భూమిని ఒక ఇంచు కూడా కంపెనీ కి ఇచ్చే సమస్యలేదని తెలిపారు. డంపింగ్ రోడ్డు మీద ఉంటుందని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు రావడంతో దానిని వాకలపూడి గ్రామానికి రెండు ఎకరాల్లోకి ఉన్న డంపింగ్ యార్డ్‌లో తరలించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. పచ్చదనానికి ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా మొక్కలు వేసుకోవడానికి మాత్రమే అనుమతి ఉంది తప్ప ప్రభుత్వం భూమిలో మొక్కలు వేయడం లాంటి చర్యలను అంగీకరించమని ఎండిఓ సతీష్ తెలిపారు.

# నగరంలో కార్పొరేషన్ సామాజిక స్థలాల పరిరక్షణకు చర్యలు

## దుర్గా విద్యుత్ నగర్‌లో నోటీసు బోర్డు ఏర్పాటు




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో కార్పొరేషన్‌కు చెందిన సామాజిక స్థలాలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నగరంలోని దుర్గా విద్యుత్ నగర్లో ఉన్న కార్పొరేషన్‌కు చెందిన సామాజిక స్థలంలో అధికారులు నోటీసు బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాన్ని ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ, నగర పరిధిలో కార్పొరేషన్‌కు చెందిన సామాజిక స్థలాలను అక్రమ ఆక్రమణల నుంచి కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆయా స్థలాల్లో స్పష్టంగా నోటీసు బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డిసిపి కృష్ణరావు, ఎసిపి శ్రీధర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజంలోని సమస్యలకు పరిష్కారం : ఎమ్మెల్సీ గోపిమూర్తి




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తేనే సమాజంలోని సమస్యలకు సరియైన పరిష్కారం లభిస్తుందని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి అన్నారు. జనవిజ్ఞాన వేదిక(జెవివి) ఆధ్వర్యంలో కాకినాడలోని జెఎన్టియుకె యూనివర్సిటీలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు కార్యక్రమం ఈరోజు జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బి.గోపి మూర్తి మాట్లాడుతూ శాస్త్ర-సాంకేతిక రంగాలలో సాగించిన ప్రగతి ఫలాలు సామాన్య ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని అన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెయస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ ఏర్పాట్లు లక్ష్యంగా గత 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మూఢవిశ్వాసాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, అందరికీ విద్య, నాణ్యమైన వైద్యం కోసం జెవివి బహుళ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో భావితరాలకు ఉన్నతమైన, అభివృద్ధికర సమాజాన్ని అందించేందుకు సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందింపజేసేందుకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని లక్ష్మణరావు వివరించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపజేసేందుకు, సైన్స్ పట్ల- ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి ఏటా పాఠశాల, మండల,జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో ఈ ఏడాది నాలుగు లక్షల అరవై వేల మంది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారనీ సైన్స్ పట్ల రోజురోజుకూ విద్యార్థులకు పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనమని సురేష్ అన్నారు. విద్యార్థులలో ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు యురేకా సైన్స్ ప్రయోగాల పోటీలు వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ పెద్దలు మూఢనమ్మకాలను దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు హేతుబద్ధమైన ఆలోచన కలిగి ఉంటేనే భావితరాలకు మంచి సమాజాన్ని అందించగలుగుతామని అన్నారు. సత్యా స్కాన్ డైరెక్టర్ డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ పెద్దలు ఆల్కహాల్ తాగే అలవాటున్న కుటుంబాల్లో పిల్లలు ఆల్కహాల్ కు బానిసలుగా మారతారని, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా మత్తు పదార్థాలకు పెద్దలు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెకుముకి సంబరాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్-కాకినాడ సీ పోర్ట్ ఎం మురళీధర్, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వంశీకృష్ణ, రాష్ట్ర చెకుముకి కన్వీనర్ కేఎంఎంఆర్ ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ, జెవివి రాష్ట్ర నాయకులు జిఎస్ హెచ్‌పీ వర్మ, జి.మురళీధర్, కె.త్రిమూర్తులు రెడ్డి, కె.శ్రీనివాస్, జి.నిర్మల, జెవివి జిల్లా నాయకులు వి.శ్రీరామారావు, వి.సత్యనారాయణ రెడ్డి, మేకా సుబ్బారావు, దాడి పద్మనాభం, పద్మావతి, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి చెకుముకిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు వీరే!

కాకినాడలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో జిల్లా స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విభాగాలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులు హాజరయ్యారనీ, విద్యార్థులకు ప్రయోగాల రౌండ్, క్విజ్,విజువల్ రౌండ్,రాత పరీక్ష నిర్వహించినట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ ప్రకటించారు. ఈ సంబరాలలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలువగా, శ్రీ నరసింహ గవర్నమెంట్ హై స్కూల్ (గుంటూరు) ద్వితీయ, జెడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ బుదిరెడ్డిపల్లి( శ్రీ సత్య సాయి జిల్లా)తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ది ఎతేనా స్కూల్ (కర్నూలు) ప్రథమ స్థానంలో నిలవగా, శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (వైయస్సార్ కడప) ద్వితీయ, ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ (గంగరాజు నగర్, కాకినాడ) తృతీయ స్థానాలు సాధించాయి. రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు, అభినందన సర్టిఫికెట్లను అందచేశారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి చెకుముకిలో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులందరికీ, పాఠశాలలకు సర్టిఫికెట్ మెమొంటోలను ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డిఇఓ పి.రమేశ్ తదితరుల చేతుల మీదుగా అందజేశారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా

# స్వలాభాలకు వినియోగించుకుంటున్న వారి Won't విముక్తి కలిగించాలి..

## సంఘం సభ్యులు డిమాండ్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ పాత బస్టాండ్ సమీపంలో గల సంఘం కార్యాలయం వద్ద సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ సవరపు చిన పాపారావు, కార్యదర్శి ఖండవిల్లి చంద్రశేఖర్ ల సారథ్యంలో సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ పాత బస్టాండ్ సమీపంలో గతంలో కలెక్టర్ గా పనిచేసిన ఊపి రాఘవేంద్రరావు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి ఇవ్వడం జరిగిందని, కాని ఏనాడు ఈ భవనం సంఘానికి ఉపయోగపడలేదని తెలిపారు. ఈ భవనం పై ప్రైవేట్ వ్యక్తులు నెలకు 40 నుండి 50వేల రూపాయలు ఆర్జిస్తూ తమ స్వలాభానికి వినియోగించుకుంటున్నారని, సంఘం సభ్యులను కనీసం భవనం లోపల అడుగు కూడా పెట్టనివ్వడం లేదు అని తెలిపారు. చాలా కాలంగా సంఘానికి ఎన్నికలు జరగకపోవడంతో ప్రైవేట్ వ్యక్తుల చేతిలో భవనం ఉండిపోవడం జరిగిందని, అప్పటినుండి అనేకమార్లు అధికారుల చుట్టూ తిరిగితిరిగి అలసిపోయామని తెలిపారు. ఎంతమందికి మొరపెట్టుకున్న తమ సమస్య తీరలేదని, సంఘం సభ్యులందరి అభీష్ఠం మేరకు సంఘం భవనాన్ని స్వాధీనపరచుకోవడం జరుగుతుందని, ఇక నుండి ప్రతిరోజు సంఘం కార్యకలాపాలు ఈ భవనం నుండి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పివివి దుర్గేశ్వరి, టౌన్ ప్రెసిడెంట్ ఎం.రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, మాజీ కోశాధికారి ఎం.కృష్ణ, రామచంద్రపురం సెక్రటరీ లోకేష్, కాకినాడ డివిజన్ అధ్యక్షులు సత్తిబాబు, పోతురాజు, లక్ష్మీ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తా..

- పెదనాన్న స్ఫూర్తితో పేదలకు మరిన్ని సేవలు అందిస్తా.. - ఘనంగా రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు
-హాజరైన పురందేశ్వరి, గన్ని కృష్ణ,బొడ్డు వెంకట రమణ చౌదరి,పార్టీ నాయకులు, అభిమానులు
- రక్తదాన శిబిరం నిర్వాహణ, పేదలకు తోపుడు బండ్లు పంపిణీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తా.. పెదనాన్న స్ఫూర్తితో పేదలకు మరిన్ని సేవలు అందిస్తానని డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి, జిఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి అధినేత, జిఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు బాలాజీపేటలో ఉన్న ఆసుపత్రి ఆవరణలో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి గోరంట్ల రవిరామ్ కిరణ్‌కు పుష్పగుచ్చాలు అందచేసి దుశ్శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎస్ఆర్ ఫౌండేషన్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ప్రారంభించారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేసారు. రవిరామ్ కిరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఐ టిడిపి బృందం రూపొందించిన ఎవిని గన్నికృష్ణ ఆవిష్కరించారు. రాజమహేంద్రవరం ఎంపి పురందేశ్వరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బిసి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హాజరయ్యారు.పాత్రికేయుల సమావేశంలో రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ జిఎస్ఆర్ ఫౌండేషన్, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చైర్మన్ నారా భువనేశ్వరి సహకారంతో గిరిజన ప్రాంతాల్లో సంజీవని బస్సు ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తన తండ్రి గోరంట్ల శాంతరావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని వివరించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ రూరల్ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, ఎఎంసి చైర్మన్ మార్ని వాసుదేవ్, టూరిజం డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, వెలుగుబంటి నాని, రొబ్బి శేఖర్, నిమ్మలపూడి గోవింద్, మద్దా మణి, రొంపిచర్ల ఆంటోని, ఎంఎంఎల్ రాజు, బొప్పన నాగేశ్వరరావు, గారపాటి అమరనాధ్, యర్రమోతు ధర్మరాజు, భీమరశెట్టి రమేష్, ఎంఎస్ఆర్ శ్రీను, కోరాడ వెంకటేష్, మట్టా శ్రీను, ఎం. రాజబాబు, కోసూరి రంగరాజు, చోడిశెట్టి వెంకటేశ్వరరావు, దాలిపర్తి వేమన, ఆళ్ల ఆనందరావు, దుద్దుపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు వృత్తి పన్ను మినహాయింపు ఇవ్వాలి

ప్రత్యేక భద్రతా చట్టాన్ని అమలు చేయాలి.. - "ఆ లా" అసోసియేషన్ ఎం.రాజారామ్ మేడా శ్రీనివాస్ డిమాండ్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** న్యాయవాదులకు ప్రత్యేక భద్రతా చట్టాన్ని అమలు చేయాలి అని "ఆలా" అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఎమ్.వి రాజారామ్, మేడా శ్రీనివాస్‌లు తీవ్ర ఆవేదన చెందారు. విజయవాడ ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు ఏర్పాటుచేసి పాత్రికేయుల సమావేశంలో రాజారామ్, మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవాదుల శ్రమ, కృషితో యావత్ భారతీయ న్యాయ వ్యవస్థ నడుస్తుందన్నారు. కక్షి దారుల నుండి కోట్లాది రూపాయల ఆదాయాన్ని న్యాయ వ్యవస్థకు సమాకూరుస్తు మధ్య తరగతి జీవితాలతో గుంభనంగా బ్రతుకుతున్నది న్యాయవాదులు మాత్రమే నన్నారు.రాజ్యాంగానికి అతి ముఖ్య విభాగం అయిన న్యాయశాఖ నేడు ముందుకు నడుస్తుందంటే అందుకు న్యాయవాదుల కృషే నన్నారు. న్యాయవాదులకు నేడు సరైన ఆదాయ భరోసా లేదు,న్యాయశాఖ నడవటానికి కేంద్ర బిందువయిన న్యాయవాది ఏ సొంత వ్యాపారం చేయకూడదని చట్ట నిబంధనలు సూచిస్తున్నాయి. న్యాయవాదులకు మాత్రం ప్రభుత్వం నుండి ఏ విధమైన ఆర్థిక,వ్యక్తిగత భద్రత లేకపోవటం బాదాకరమన్నారు. న్యాయవ్యవస్థ మనుగడకు మూల విరాట్టులైన న్యాయవాదులు ఏ జీతం లేని వృత్తి పరమైన నిరంతర నిరుద్యోగులుగా వున్నారు,న్యాయ విభాగంలో పని చేసేవారు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా పాలన సాగించటం న్యాయవాదుల దురదృష్టం అన్నారు. ఉద్యోగులతో పాటుగా 10 ఏళ్లు పై భడిన న్యాయవాదులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపునివ్వాలని ఆకాంక్షిస్తున్నారు.ఇంత ధీన స్థితిలో కొట్టు మిట్టాడుతున్న న్యాయవాదుల జీవితాలకు ప్రభుత్వాలు వృత్తి పన్ను విధించటం గుడిబండ వంటి చర్య కాదా ! అని వారు ప్రశ్నిస్తున్నారు. న్యాయవాదులు జీవితాలు దీపావళి మతాబులు వలే వెలగటానికి మాత్రమే పనికొస్తున్నారు. మతాబులు వలే న్యాయవాదుల జీవితాలు సైతం కాలి బుగ్గి పోతున్నాయి. న్యాయవాదులకు సరైన సంక్షేమం లేకపోయి, భద్రత లేకపోయి, మెరుగైన జీవితాలు లేకపోతున్నాయి. అతి తక్కువ మంది న్యాయవాదుల జీవితాలు మాత్రమే ఆర్థికంగా బాగున్నాయి. ఎందరో న్యాయవాదుల జీవితాలు ఆర్థిక ఇబ్బందులతో నిత్యం సత మత మవుతున్నాయి. జూ. న్యాయవాదులు అయితే వారి ఆర్థిక ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. ఆఫీస్ అద్దె, లైబ్రరీ ఖర్చులు, కేసులు కొరత కారణాలు న్యాయవాదుల జీవితాలను వెక్కిరిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయవాదుల జీవితాలకు వృత్తి పన్నును వేయటం న్యాయం కాదన్నారు. నిత్యం న్యాయవాద వృత్తిని కాపాడుకోవటం తోపాటుగా తన క్లైయింట్ కోసం సొంత సమస్య వలే పోరాడుతూ వ్యతిరేక వర్గం వారికి విరోదిగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో న్యాయవాదులు లకు వ్యక్తిగత భద్రత, వృత్తి భద్రత లేకపోతుందన్నారు . జాతీయ స్థాయిలో ఏర్పడే అనేక ప్రజా సమస్యలు, సామాజిక సమస్యల రక్షణకు న్యాయవాదులు ప్రత్యేక్షంగా ముందుంటు వారి సామాజిక భాధ్యతను సమాజ శ్రేయస్సుకు అంకితం చేస్తున్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలకు మాత్రం ఎవరి ఆదరణ లేకపోతుందన్నారు. న్యాయవాదుల జీవితాలు రాజ్యాంగానికి కట్టు బానిసలుగా సేవలు అందిస్తున్నారు. న్యాయవాదులకు ప్రభుత్వం ఆదరణ మాత్రం లేకపోతున్నదని వారు తీవ్ర మనస్థాపనికి గురయ్యారు. నాయవాదులకు వృత్తి పన్ను మినహాయింపును తక్షణమే అమలు చేయాలి.ప్రత్యేక భద్రతా చట్టం యుద్ధ ప్రతిప్రాప్రదికన అమలు చేయాలని,న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి 500 కోట్లతో న్యాయవాదులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను అమలు చేయాలని,10 ఏళ్లు పైభడిన అనుభవం గల న్యాయవాదులు అందరికి సముచితమైన వేతనం, పెన్షన్ భృతి అమలు చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు.

# ధర్మాని అడ్డుకుంటే పతనం కాక తప్పదు : కంబాల

- చేతనైతే ప్రజా సేవలో నాకంటే ముందు ఉండండి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ధర్మాని ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ అడ్డుకుంటే భగవతాగ్రహానికి గురై పతనం కాక తప్పదని విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోరుకొండ శ్రీ వల్లి దేవసేనసుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి, ముగింపు సందరరేగా నిర్వహించిన భారీ అన్న సమారాధనకు ఆయన లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. కంబాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీసభ్యులు, పలువురు గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలుకుతూ పూలమాలవేసి సాలువతో ఘనంగా సత్కరిస్తూ క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా కంబాల మాట్లాడుతూ రాజానగరం, జగ్గంపేట, అల్లూరి జిల్లాలోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా, తాను అండదండగా నిలుస్తున్నానన్నారు. ఈ ఆదరణ చూసి ఓర్వలేని కొందరు తన ధర్మ కార్యక్రమాలకు పరోక్షంగా అడ్డు తగులుతూ అసత్య ప్రచారాలు చేయడం దురద ృష్టకరమన్నారు. హిందూధర్మ పరిరక్షణకు, ప్రజా సేవకు అంకితమై ధర్మబద్ధంగా నడుస్తున్న తనపై లేనిపోని నిందలు వేసి అడ్డు తగిలితే,ఆ భగవంతుడు క్షమించడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా తనకన్నా మిన్నగా విద్య, వైద్య ,ప్రజా సేవలో ముందుకు నడిస్తే స్వాగతిస్తానన్నారు. తనకు రాజకీయంగా గాని వ్యక్తిగతంగా కానీ ఎవరిపైన ఎటువంటి ఆక్రోసాలు లేవని, పార్టీలు కులమతాలకు అతీతంగా ధర్మం కోసం అందరితో కలిసి నడుస్తానన్నారు. తనపై కోరుకొండ, శ్రీరంగపట్నం గ్రామాల్లో తప్పుడు ప్రచారానికి తెరతీసిన వారికి మాత్రమే ఈ వ్యాఖ్యలు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, ఆలయ కమిటీసభ్యులు, పలువురు ఎన్డీఏ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు దినోత్సవం

ఎరువులు ఎడారిలో ఒయాసిస్‌లు
విత్తనాలలో కల్తీ విత్తనాలు



గిట్టుబాటు ధర లేక
వ్యవసాయమే బారమై
బ్రతుకే కషాయమాయె

పొలాలు మాయమై
బడా బాబుల చేతిలో
వెంచర్లుగా మరిపాయె

పొలంలో పురుగుపుట్ర కాటుకు బలైన
సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక పశువుల తాడుని ముద్దాడిన
శవరాజకీయల చేతుల్లో నలిగి
మనశ్శాంతి లేకపాయె

మట్టిమనిషి మాయం కాకుండా
కాపాడుకునేందుకు మనం అంతా ప్రయత్నం చేద్దాం..

**మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,**
**యాదాద్రి, భువనగిరి జిల్లా,**
**తెలంగాణా రాష్ట్రం,**
**చరవాణి 9347042218.**

సీతానగరం సహకార పరపతి సంఘం ద్వారా

# సన్న, చిన్నకారు రైతులకు చేయూత



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం సహకార పరపతి సంఘం బ్యాంకు నందు సన్న చిన్న కారు రైతులకు బ్యాంకు ద్వారా లోన్లు అందిస్తుందనిఅలాగే రైతులకు గ్రూపు లోన్లు కూడా అందిస్తున్నామని కౌలు రైతులకు తగిన లోన్లు బ్యాంకు ద్వారా అందిస్తున్నామని,రైతులు వ్యవసాయం చేసుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా వారికి అవసరమైన యూరియా వంటివి,రైతులకు అవసరమైన వస్తువులు అందిస్తున్నామని సీతానగరం గ్రామ సొసైటీ చైర్ పర్సన్ మట్ట వెంకటేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

జాతీయ రైతు దినోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించిన షిరిడిసాయి విద్యానికేతన్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ షిరిడిసాయి విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ గరగ లక్ష్మీపద్మావతి చంటి, సత్యం శ్యామలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు పంచె కట్టుకుని నాగలి, వరి కంకులు, కొడవలి వంటి వ్యవసాయ పనిముట్లను విద్యార్థులు చేతపట్టి ప్రదర్శించిన తీరు పలువురిని ఆకర్షించింది. బాలికలు పల్లె వాతావరణం మురిపించేలా చేట, వరి కంకులు వంటి వ్యవసాయాధారిత వస్తువులతో వ్యవసాయ కూలీలు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శిరిడిసాయి స్కూల్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ పద్మావతి, శ్యామల శ్రీనివాస్ విద్యార్థులకు దేశానికి అన్నం పెట్టే రైతన్న గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజా, ప్రదీప్, సుశీల, జ్యోతిక,అనురాధ, బుజ్జి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం..

## సమస్యల పరిష్కారం కోసం 15వ డివిజన్‌లో పర్యటనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలు విన్న వించిన... తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి 15వ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై ఆయన స్పందించారు. డివిజన్లో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం వారిని ఆదేశించారు. అవసరమైన చోట్ల డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అలాగే వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని, విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే సరిచేయాలని సంబంధిత శాఖా అధికారులకు సూచించారు. ఏది ఏమైనా తమ కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచనలు చేస్తోందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# విద్యార్థులకు వ్యాపార మెళుకువలపై అవగాహన

- ఘనంగా ఎలివోరా 2025



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ సమీపంలో ఆదిత్య బిజినెస్ స్కూల్లో రెండు రోజులపాటు ద్వితీయ సంవత్సరం బిబిఏ బిజినెస్ ఎనలిటిక్స్ విద్యార్థులు ఘనంగా ఎలివోరా-2025ను నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డి.రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వాల్ స్ట్రీట్ ఎనలిటిక్స్ జోన్ (క్రైసిస్ మేనేజ్మెంట్), ద గ్రేట్ వాల్ ఆఫ్ బిజినెస్ (చైనా బజార్), ఈఫిల్ ఆర్ ఎక్స్ (ఏఐ ఇన్ బిజినెస్ అనలిటిక్స్), ఇటాలియన్ లెగసి (బిజినెస్ ఎనాలిటిక్స్ గేమ్స్),ఈజిప్షియా మెజిస్ట్రీ (టూరిజం ఎక్స్ప్లోర్స్ మరియు అగ్రికల్చర్), దుబాయ్ బర్జ్ ట్రేడ్ (గోల్డ్ ఫ్యూయల్ అండ్ రియల్ ఎస్టేట్), భారత్ నెక్సస్ (బడ్జెట్ ప్లానింగ్) అనే అంశాల మీద మిగిలిన విద్యార్థులకు అవగాహనను కల్పించారని, ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్ మరియు ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ పి.వంశీనాథ్‌ని, విద్యార్థి కోఆర్డినేటర్లు ఏ.సుమంత్, జె.మధర్, ఆర్.శరణ్య, ఎం.భార్గవిలను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్ నాయుడు అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి స్టాల్‌లోని విద్యార్థులు పూర్తి స్థాయిలో వారి యొక్క అంశం మీద అవగాహన కలిగించారని, మరియు ప్రపంచంలోని అత్యుత్తమ వ్యాపార మెలకువలను తెలుసుకున్నామని అన్నారు.

జనవరి1న రొమాన్స్, సస్పెన్స్, డ్రామాతో

# వానర సినిమా రిలీజ్

నూతన సంవత్సరంలో వానర సినిమా ప్రభంజనం సృష్టిస్తుంది
గ్రామీణ ప్రాంతం బ్యాక్ డ్రాప్‌తో సినిమా చిత్రీకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జనవరి1న రొమాన్స్, సస్పెన్స్, డ్రామాతో నూతన సంవత్సరంలో వానర సినిమా ప్రభంజనం సృష్టిస్తుందని వానర సినిమా హీరో, దర్శకుడు అవినాష్ తిరువీధుల అన్నారు. మంగళవారం రాజమండ్రి షెల్టన్ హోటల్‌లో హీరోయిన్ సిమ్రామ్ చౌదరి తో కలిసి సినిమా ప్రమోషన్ లో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా నటుడు అవ్వాలని కోరికతో సినిమాలకు వచ్చానని, అయితే అనుకోకుండా డైరెక్టర్ అయ్యానని తెలిపారు. ఉద్యోగస్తుల కుటుంబం నుంచి వచ్చిన తనకు సినిమా పరిశ్రమలో తనకు ఏ విధమైన బ్యాక్ గ్రౌండ్ లేదని అన్నారు. ఎంబీఏ వరకు చదివిన తనకు సినిమా లో హీరోగా నటించిన కోరికతో పరిశ్రమలోకి వచ్చానని అన్నారు. గ్రామీణ ప్రాంతం బ్యాక్ డ్రాప్‌తో వానర సినిమా చిత్రీకరణ జరిగిందని అన్నారు. ఈ సినిమాలో హీరోకు మైకలాజికల్ టచ్ ఉంటుందని అన్నారు. హీరో ఏ పని చేసినా ముందుగా జై భజరంగభళి అంటుంటాడని వివరించారు. సినిమా బాగా వచ్చిందని విడుదల అనంతరం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. హీరోగా డైరెక్టర్ గా తనకు అనుభవం లేనప్పటికీ కొన్ని నెలలు యూట్యూబ్ లో స్టడీ చేసి సినిమా తీసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. తన తండ్రి హీరో అవ్వాలని ఆశించారని ఎప్పుడూ తనతో సినిమాల గురించే చర్చించే వారిని వివరించారు. తన తండ్రి ఇచ్చిన స్ఫూర్తితోనే సినిమా రంగ ప్రవేశం చేసినట్లు తెలిపారు. 2026 జనవరి 1వ తేదీన వానర సినిమా విడుదల చూస్తున్నట్లు తెలిపారు.నూతన సంవత్సరంలో వానర ప్రభంజనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వానర సినిమా హీరోయిన్ సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ పల్లెటూరి అమ్మాయిగా ఈ చిత్రంలో నటించానని అన్నారు. ఇప్పటి సుమారు 7 సినిమాల వరకు హీరోయిన్ గా నటించానని అన్నారు. ప్రస్తుతం కొత్త సినిమా షూటింగ్ నిర్మాణంలో ఉందని తెలిపారు. వానర సినిమా రష్ చూసి చాలా బాగుందని చెప్పారు. కథ, రొమాన్స్, సస్పెన్స్ ,తదితర డ్రామా తో సినిమా తీశామన్నారు. తాను క్లాసికల్ డాన్సర్ నని ఆ పాత్ర చేయాలనే కోరిక తనకు ఉందని అన్నారు.

# వర్రే శ్రీనివాసరావుకి బర్రే కొండబాబు అభినందనలు

ఇఓల అక్రమాలపై విచారణ చేయాలని విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక లాలాచెరువు రోడ్‌లో ఉన్న శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘానికి నూతనంగా చైర్మన్‌గా నియమితులైన వర్రే శ్రీనివాసరావును కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, జీవకారుణ్య సంఘం మాజీ చైర్మన్ బర్రే కొండబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ వర్రే శ్రీనివాసరావుకి బర్రే కొండబాబు దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ గౌతమీ జీవకారుణ్య సంఘం స్థాపించిన దాత కారుణ్యానంద స్వామిజీ ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న కుష్ఠురోగులు, అనాధలు, చిన్నారుల సంక్షేమానికి కృషిచేయాలని ఆకాంక్షించారు. వర్రేతో చాలా ఏళ్ల నుంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. ఇక్కడ గతంలో పనిచేసిన ఇఓలు చాలా వరకు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని వాటిని తాను చైర్మన్‌గా ఉన్న సమయంలో కొంత మేరకు బయటపెట్టానని వివరించారు. కొత్త పాలకవర్గం గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తుల పరిరక్షణతో పాటు గతంలో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికితీసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. దాత ఎంతో కష్టపడి సంపాదించిన ఆస్తిని జీవకారుణ్య సంఘాన్ని స్థాపించి దానికి దానం చేసారని ఆయన ఆశయాలను కాపాడటానికి నూతన పాలకవర్గం కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇఓలు లేని ఉద్యోగులను ఉన్నట్టుగా బిల్లులు పెట్టి దోచుకుని తినేసారని, భూములు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ అక్రమాలపై నూతన పాలకవర్గం చర్యలు చేపట్టకపోతే ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ల దృష్టికి తీసుకుని వెళతానన్నారు. సరైన విధంగా స్పందించకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపట్టడానికి తాను సిద్ధమని వెల్లడించారు. అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోవాడానికి విచారణ జరిపిస్తానంటే తనవంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధమని ప్రకటించారు.

సినీ వాయిస్ CINEMA



# నా భర్తతో పెళ్లికోసం అలా చేశా..

## ఇంట్లో నుంచి పంపించేశారు.. లవ్ స్టోరీ బయట పెట్టిన అనసూయ..

అనసూయ భరద్వాజ్.. ఈ అందాల ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. న్యూస్ రీడర్ గా కెరీర్ ప్రాంరంభించి ఆతర్వాత యాంకర్‌గా మారింది ఈ అమ్మడు. యాంకర్‌గా ఎన్నో టీవీషోలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ టీవీ షో జబర్దస్త్ ద్వారా అనసూయ బాగా పాపులర్ అయ్యింది. బుల్లితెరకు అందాలు అద్దిన భామ ఎవరు అంటే టక్కున గుర్తొచ్చే పేరు అనసూయ. న్యూస్ రీడర్‌గా కెరీర్ మొదలు పెట్టి ఆ ఆతర్వాత యాంకర్‌గా మరి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా జబర్దస్త్ షో అనసూయ క్రేజ్ ను విపరీతంగా పెంచేసింది. గ్లామరస్ యాంకర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అనసూయ సినిమాల్లోనూ తనదైన ముద్ర వేసింది. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసి అలరించింది. ఇక రంగస్థలం సినిమా అనసూయ రేంజ్ ను ఒక్కసారిగా మార్చేసింది. ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది అనసూయ. విభిన్నమైన పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది అనసూయ. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ నెటిజన్స్ ప్రశ్నలకు సమాధానమిస్తూ.. తనపై వచ్చే ట్రోల్స్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుంది అనసూయ. తాజాగా అనసూయ పాత ఇంటర్వ్యూ ఒకటి వైరల్‌గా మారింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో అనసూయ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అనసూయ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచీ తన తల్లి శుక్రవారాలు, ఇతర రోజుల్లో ఉల్లిపాయ తినకుండా చేయడంతో తాను దేవాలయాలకు వెళ్లడం అలవాటైందని తెలిపింది అనసూయ. చిన్నతనంలో ఎక్కువగా సంతోషిమాత దేవాలయం, సాయిబాబా దేవాలయాలను సందర్శించేదాన్నని చెప్పుకొచ్చింది. ఇక తన భర్తను పెళ్లి చేసుకోవడానికి సాయిబాబాకు ప్రత్యేకంగా మొక్కుకున్నానని తెలిపింది. భర్తతో పెళ్లి అవ్వడం కోసం ఏడేళ్ల పాటు చాక్లెట్, ఆలుగడ్డలు తినడం మానేశానని తెలిపింది. అంతేకాకుండా, 11 గురువారాలు ఉపవాసం ఉండి, తన వివాహానికి అందరూ అంగీకరించాలని బాబాను ప్రార్థించినట్లు తెలిపింది. అలాగే తన లవ్ స్టోరీ గురించి చెప్తూ.. తన భర్తతో ఎన్‌సీసీ క్యాంపులో పరిచయమైందని, తనే తన జీవితంలో ఉన్న ఏకైక వ్యక్తి అని అనసూయ స్పష్టం చేసింది. తన భర్తే తనకు మొదట ప్రపోజ్ చేశాడని తెలిపింది. తమ ప్రేమకథలో ఎంతో మసాలా ఉందని, బయోపిక్ తీసే అంత కథ ఉందని నవ్వుతూ చెప్పుకొచ్చింది. అయితే, వారి పెళ్లికి కుటుంబం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైందని, దాని కారణంగా తనను ఇంట్లో నుంచి బయటకు పంపించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సమయంలో హాస్టల్‌లో ఉన్నానని, ఆతర్వాత ఒక చిన్న పెంట్‌హౌస్‌లో, రెండు గదులలో ఒంటరిగా నివసించాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. తన చెల్లి, అప్పుడప్పుడు తల్లి వచ్చి ఉండేవారని, తన తండ్రి చాలా కఠినంగా ఉండేవారని తెలిపింది. భవిష్యత్తులో కూతురిని కనాలని కోరిక ఉందని కూడా చెప్పుకొచ్చింది అనసూయ.



# పచ్చని చెట్ల మధ్య పరికిణీలో..

## కావ్యా అందాలు చూడతరమా..

అందాల ముద్దుగుమ్మ కావ్యా శ్రీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ ఎప్పుడూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుం టుంది. తాజాగా ఈ చిన్నది పచ్చని చెట్ల మధ్య పరికిణిలో తన అందాలతో అందరి మనసు దోచేసింది. బుల్లితెర ముద్దుగుమ్మ కావ్య శ్రీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ అమ్మడు గోరింటాకు సీరియల్‌తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అందం, అభినయంతో తెలుగు అభిమానుల మనసు దోచుకుని, అందరి ఫేవరెట్ అయిపోయిది. ఈ ముద్దుగుమ్మ గోరింటాకు సీరియల్‌తో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చి, మొదటి సీరియల్‌తోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక సీరియల్ తర్వాత అనేక అవకాశాలు తలపు తట్టడంతో చాలా సీరియల్స్‌లో నటించి, సీరియల్ ప్రేమికుల మనసులో మంచి స్థానంసంపాదించుకుంది. గోరింటాకు సీరియలే కాకుండా చిన్నీ సీరియల్‌తో కూడా మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఈ మధ్య ఈ బ్యూటీ సీరియల్స్ లోనే కాకుండా పలు షోలలో కూడా యాక్టివ్‌గా పాల్గొంటూ సందడి చేస్తుంటుంది. అంతే కాకుండా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా తన అంద చందాలతో అందరినీ కట్టిపడేతస్తుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ చిన్నది పరికిణిలో, అందమైన ఆడపిల్లలా పచ్చని చెట్ల మధ్య ఫొటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ అమ్మడు బిగ్ బాస్ సీజన్ 8 విన్నర్ నిఖిల్‌ను ప్రేమించిన విషయం తెలిసిందే. దాదాపు 5 సంవత్సరాలు ప్రేమలో ఉన్న వీరు, బిగ్ బాస్‌కు వెళ్లడానికి కొన్ని రోజుల ముందే వారు విడిపోయినట్లు అనేక వార్తలు వచ్చాయి. ఇక ఆ సమయంలో ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించింది. ప్రస్తుతం వీరు విడిపోయి, వారి కెరీర్ పై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది.

క్రీడా వాయిస్

# నాడు దిగ్గజాలు.. నేడు దేశ ముదుర్లు..

## టీమిండియా టాప్ 5 బ్యాటర్స్ ఎవరంటే?




భారత్ వర్సెస్ శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో ఉన్న భారత జట్టు ఇప్పుడు బలమైన బ్యాటింగ్ బలంతో మైదానంలోకి దిగుతుంది. టాప్-5లో మైదానంలోకి దిగే బ్యాట్స్‌మెన్ జాబితా దాదాపు ఖాయం. టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. గత ప్రపంచ కప్‌లో ఆడిన ఏడుగురు ఆటగాళ్లను ఈ 15 మంది సభ్యుల జట్టులో చేర్చలేదు. అందువల్ల, ఈసారి టీం ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో గణనీయమైన మార్పు ఉంటుంది. 2024 టీ20 ప్రపంచ కప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ మూడో స్థానంలో కనిపించాడు. సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయగా, అక్షర్ పటేల్ ఐదో స్థానంలో బరిలోకి దిగాడు. కానీ ఈసారి, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ, కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్ భారత్ తరపున ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు. తిలక్ వర్మ మూడవ స్థానంలో రావడం ఖాయం. సూర్యకుమార్ యాదవ్ కూడా నాల్గవ స్థానంలో బరిలోకి దిగుతాడు. అక్షర్ పటేల్ ఐదవ స్థానంలో కనిపించే అవకాశం ఉంది. టీ20 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, వరుణ్ చక్రవర్తి, వరుణ్ చక్రవర్తి, వరుణ్ చక్రవర్తి. కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్. భారత టీ20 ప్రపంచకప్ 2024 జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యస్సావి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజూ శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ సింగ్, మొహమ్‌దీప్ చాహల్, జప్రేందీప్ చాహల్ బుమ్రా.

# పాక్ దెబ్బకు బీసీసీఐ మైండ్ బ్లాక్..

## పరువు పోయాక పంచాయితీ మొదలెట్టిన జై షా టీమ్




అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో టీమిండియా ఎదుర్కొన్న ఘోర పరాజయం ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)లో ప్రకంపనలు సృష్టిస్తోంది. టోర్నీ ఆద్యంతం అజేయంగా నిలిచిన భారత్, తీరా ఫైనల్లో చేతులెత్తేయడంపై బోర్డు గుర్రుగా ఉంది. అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో టీమిండియా ఎదుర్కొన్న ఘోర పరాజయం ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)లో ప్రకంపనలు సృష్టిస్తోంది. టోర్నీ ఆద్యంతం అజేయంగా నిలిచిన భారత్, తీరా ఫైనల్లో చేతులెత్తేయడంపై బోర్డు గుర్రుగా ఉంది. దీనిపై పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. అండర్-19 ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 191 పరుగుల తేడాతో ఓడిపోవడాన్ని బీసీసీఐ అవమానకరంగా భావిస్తోంది. సోమవారం (డిసెంబర్ 22, 2025) జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయంపై సుదీర్ఘ చర్చ జరిగింది. సాధారణంగా టోర్నీ ముగిశాక మేనేజర్ ఇచ్చే రిపోర్టుతో సరిపెట్టే బోర్డు, ఈసారి మాత్రం పంథా మార్చింది. హెడ్ కోచ్ హృషికేశ్ కనిత్కర్, కెప్టెన్ ఆయుష్?లను నేరుగా పిలిపించి వివరణ కోరాలని నిర్ణయించింది. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో జట్టు ఇంతలా ఎందుకు తడబడింది. వ్యూహాల్లో లోపాలు ఎక్కడ ఉన్నాయి. అనే అంశాలపై బోర్డు గట్టిగా ప్రశ్నించనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ అన్ని విభాగాల్లోనూ భారత్‌పై ఆధిపత్యం ప్రదర్శించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్, సమీర్ మిన్హాజ్ (172 పరుగులు) వీరవిహారంతో 347 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే ఈ కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత బ్యాటర్లు పేకమేడలా కూలిపోయారు. లీగ్ దశలో సెంచరీలతో రెచ్చిపోయిన వైభవ్ సూర్యవంశీ కేవలం 26 పరుగులకే పరిమితం కాగా, ఐపీఎల్ స్టార్ ఆటగాడు, కెప్టెన్ ఆయుష్ మాత్రే కేవలం 2 పరుగులకే పెవిలియన్ చేరి షాక్ ఇచ్చాడు. పాక్ బౌలర్ల ధాటికి టీమిండియా 156 పరుగులకే ఆలౌట్ కావడం బీసీసీఐ పెద్దలను విస్మయానికి గురిచేసింది. టోర్నీ అంతా బాగా ఆడి, పాకిస్థాన్‌తో ఫైనల్లోనే ఇలా ఎందుకు విఫలమయ్యారనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. బీసీసీఐ ఈసారి కేవలం ఓటమికి గల సాంకేతిక కారణాలనే కాకుండా, మైదానంలో ఆటగాళ్ల క్రమశిక్షణపై కూడా దృష్టి సారించింది. మ్యాచ్ సమయంలో భారత్, పాక్ ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. స్పోర్ట్స్ మ్యాన్ స్పిరిట్ దెబ్బతినేలా ఆటగాళ్లు ఎవరైనా ప్రవర్తించారా? అనే కోణంలో కూడా విచారణ జరగనుంది. భవిష్యత్తులో భారత సీనియర్ జట్టులోకి వెళ్లే ఈ కుర్రాళ్లు, ఒత్తిడిని ఎలా తట్టుకోవాలి. క్రమశిక్షణతో ఎలా ఉండాలనే దానిపై బోర్డు కఠినంగా ఉండబోతోంది. మొత్తానికి పాక్ చేతిలో ఓటమి టీమిండియా మేనేజ్‌మెంట్‌లో పెద్ద మార్పులకే దారితీసేలా కనిపిస్తోంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com